క్లుప్తంగా

నిడదవోలులో టెన్త్ ఉత్తీర్ణత 78 శాతం


దండుబోయిన రోహిత్(574)

నిడదవోలు రూరల్: పది పరీక్ష ఫలితాల్లో నిడదవోలు పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 1232 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 967 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ కేఎస్‌వీ గణేష్ సోమవారం తెలిపారు. 78 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు చెప్పారు. కోరుమామిడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి దండుబోయిన రోహిత్ (574) మార్కులు సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో 718 మందికి 481 మంది ఉత్తీర్ణులయ్యారు.

నేడు మూడు గ్రామాల్లో వనిత ప్రచారం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దేవరపల్లి మండలం కురుకూరు, పల్లంట్ల, లక్ష్మీపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాలుగు నామినేషన్ల దాఖలు

కొవ్వూరు: అసెంబ్లీ నియోజకవర్గానికి సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా మొల్ల కమల అనే ఆరుగొలను కమల, సంజయ్ ప్రవీణ్‌కుమార్ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి సుజాత రెండో సెట్టు నామినేషన్లు దాఖలు చేశారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు, బీవీ ముత్యాలరావు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

గోపాలపురం: గోపాలపురం అసెంబ్లీ సెగ్మెంట్‌కు స్వతంత్ర అభ్యర్థిగా కత్తి శ్రీలక్ష్మి సోమవారం నామినేషన్ దాఖలు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకూ మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలైనట్టు ఆర్వో తెలిపారు.

మే 13న దుకాణాలు, సంస్థలకు పోలింగ్ సెలవు

నిడదవోలు: శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు జరిగే మే 13 వ తేదీన దుకాణాలు, సంస్థలకు సెలవు ప్రకటించినట్టు కార్మిక శాఖ కొవ్వూరు సహాయ కమిషనర్ సీహెచ్ ఆలోచన, నిడదవోలు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.శాంతిరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో పాటు ఇతర సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ రోజున సెలవు మంజూరు చేయాలని ఆదేశించారు. ఆయా సంస్థల యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలు, సంస్థల యజమానులు మే 13న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఆదేశించారు.

రిటైరవుతున్న ఉపాధ్యాయినికి వీడ్కోలు


లక్ష్మీ నరసమాంబను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

తాళ్లపూడి: ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేస్తున్న మలకపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు కేఎస్‌వీ లక్ష్మీ నరసమాంబ వీడ్కోలు అభినందన వేడుకను సోమవారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పూలమాల వేసి, శాలువా కప్పి నరసమాంబను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీవాసవి, మండలంలోని ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు బి.విజయబాబు, కె కృష్ణవేణి, సుమ, ఇందిరా ప్రియదర్శిని, ఏపీటీఎఫ్ నాయకులు డి.దుర్గారావు పాల్గొన్నారు.

అన్నసమారాధన

చాగల్లు: శ్రీరామ నవమి వేడుకల ముగింపు సందర్భంగా బ్రాహ్మణగూడెం సీతారామ స్వామి ఆలయంలో సోమవారం భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఎస్.ముప్పవరం, గరప్పాడు, కలవలపల్లి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెద్దేవంలో విజయసాయి ఆలయ వార్షికోత్సవం

తాళ్లపూడి: పెద్దేవం గ్రామంలోని విజయ సాయి షిర్డీ సాయి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. భజనలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించింది.

టెన్త్‌లో బాలికలే టాప్

- అత్యధిక మార్కులు పొందిన వారిలో విద్యార్థినులే ఎక్కువ మంది
- కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా ఇదే పరిస్థితి
- మంచి ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు


దేవరపల్లి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వెంకట్, ఉషశ్రీని అభినందిస్తున్న ఎంఈఓలు

కొవ్వూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా బాలికలదే పైచేయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ అత్యధిక మార్కులు సాధించిన వారిలో విద్యార్థినులే ఎక్కువ మంది ఉన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు టెన్త్‌లో మంచి ఫలితాలే సాధించాయి. సోమవారం వెలువడిన పదో తరగతి పరీక్షల్లో కొవ్వూరు మండలం 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో జె.కెంపురత్నం తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నుంచి 85 మంది పరీక్షలకు హాజరవగా 79 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ 92 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. బీసీ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ పరీక్షలకు హాజరైన 15 మందీ పాసయ్యారు. పీఎంఎం మునిసిపల్ హైస్కూల్ గరిష్ఠంగా 88 శాతం ఉత్తీర్ణత సాధించింది. 107 మందికి గాను 94 మంది పాసయ్యారు. వారిలో 584 మార్కులు సాధించిన షేక్ మరియన్ షాలేహా టాపర్‌గా నిలిచింది. ఐ.పంగిడి జెడ్పీ ఉన్నత పాఠశాల 55 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పాఠశాలకు చెందిన బి.గణేశ్వర్ 576 మార్కులు సాధించాడు. కొవ్వూరు బాలికోన్నత పాఠశాలలో 34 మంది పరీక్ష రాయగా 21 మంది పాసయ్యారు. ఈ పాఠశాల విద్యార్థిని టి.యశస్విని 561 మార్కులు సాధించింది. వాడపల్లి జెడ్పీ హైస్కూల్లో 97 మందికి 67 మంది పాసయ్యారు. పట్టణంలోని సంస్కృత పాఠశాల 65, దొమ్మేరు హైస్కూల్ 85, ధర్మవరం హైస్కూల్ 95 శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయి. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 53 శాతం, కుమారదేవం హైస్కూలు కనిష్ఠంగా 51 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

నల్లజర్ల మండలంలో 65.15 శాతం

నల్లజర్ల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 65.15 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓలు వై.సత్యనారాయణ, భగవతి తెలిపారు. మండలంలోని 9 ఉన్నత పాఠశాలల నుంచి 571 మంది పరీక్షలకు హాజరవగా, 372 మంది ఉత్తీర్ణులైనట్టు చెప్పారు. తూర్పుచోడవరం విద్యార్థిని ఎస్.శ్రావ్య 582 మార్కులతో మండలంలో మొదటి స్థానం దక్కించుకుందన్నారు. పోతవరం హైస్కూల్లో 87 మందికి 46 మంది పాసై 52.87 ఉత్తీర్ణత శాతం దక్కించుకుంది. 511 మార్కులతో జి.శాంతిప్రియ స్కూల్ టాపర్‌గా నిలిచింది. అనంతపల్లి హైస్కూల్లో 83 మందికి 42 మంది పాసై, 50.6 ఉత్తీర్ణత శాతం దక్కించుకుంది. ఇనిమాల్య దివ్య 518 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. తూర్పుచోడవరం హైస్కూల్ 50 మందికి 35 మంది పాసై 70 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఎస్.శ్రావ్య 582 మార్కులతో మండల టాపర్‌గా నిలచింది. నల్లజర్ల హైస్కూల్ 100 మందికి 63 మంది పాసై 63 శాతం ఉత్తీర్ణత సాధించింది. 560 మార్కులతో మెహర్ శ్రీప్రణీత స్కూల్ టాపర్‌గా నిలచింది. పుల్లలపాడు హైస్కూల్ 34కి 30 మంది పాసై 88.24 శాతం ఉత్తీర్ణత సాధించింది. 535 మార్కులతో శాంతి ప్రేమజ్యోతి స్కూల్ టాపర్‌గా నిలచింది. దూబచర్ల హైస్కూలు 53 మందికి 29 మంది పాసై 54.72 శాతం ఉత్తీర్ణత సాధించింది. 535 మార్కులతో కె.బాలదుర్గసత్య స్కూల్ టాపర్‌గా నిలచింది. ఇక శింగరాజుపాలెంహైస్కూల్ 39 మందికి 30 మంది పాసై 76.92 శాతం ఉత్తీర్ణత సాధించింది. 542 మార్కులతో చామంతపల్లి శిరి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ప్రకాశరావుపాలెం హైస్కూలు 78 మందికి 62 మంది పాసై 79.49 శాతం ఉత్తీర్ణత సాధించగా 567 మార్కులతో ఎం.నాగహర్షిణి స్కూల్ టాపర్‌గా నిలిచింది. తెలికిచెర్ల హైస్కూలు 47మందికి 35 మంది పాసై 74.47 శాతం ఉత్తీర్ణత సాధించింది. 552 మార్కులతో యర్రా ఓంసాయి వరప్రసాద్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు.ప్రైవేట్ పాఠశాలలు 77.21 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

తాళ్లపూడి మండలంలో 76 శాతం

తాళ్లపూడి: టెన్త్ పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు సీహెచ్ బాలామణి, సీహెచ్ నెహ్రూజీ తెలిపారు. ఆరు ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 334 మంది విద్యార్థులయ్యారు. అన్నదేవరపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కేఎస్ఎస్ ఐశర్య 576 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మలకపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని తిగిరిపల్లి రోజా 575 మార్కులతో ద్వితీయ, పెద్దేవం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని వై.అనూష 569 మార్కులతో తృతీయ స్థానాల్లో నిలిచారు.

దేవరపల్లి మండలంలో..

దేవరపల్లి: టెన్త్ పరీక్షల్లో స్థానిక ఏఎస్సార్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి మిరియాల వెంకట్ 575 మార్కులతో మండల టాపర్‌గా, పప్పు ఉషశ్రీ 561 మార్కులతో సెకండ్ [illegible]గా నిలిచారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల నుంచి 582 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 432 మంది (74.23 శాతం) ఉత్తీర్ణులైనట్టు ఎంఈఓలు ఎం.తి[illegible] అప్పారావు తెలిపారు. వారిలో 232 మంది ప్రథమ శ్రేణిలో, 117 మంది ద్వితీయ శ్రేణిలో, 83 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్టు వివరించారు. పాఠశాలల వారీగా ఫలితాలిలా.. దేవరప[illegible] ఏఎస్సార్ జెడ్పీ హైస్కూల్ 89 మందికి 82 మంది (92.13 శాతం) ఉత్తీర్ణత సాధించింది. [illegible] చిన్నాయిగూడెం జెడ్పీ హైస్కూలు 127 మందికి, 95 మంది (74.80 శాతం), యర్నగూడెం జెడ్పీ హైస్కూలు 96 మందికి, 65 మంది (67.71 శాతం), దుద్దుకూరు జెడ్పీ హైస్కూలు 113 మందికి 67 మంది (59.29 శాతం), త్యాజంపూడి జెడ్పీ హైస్కూల్ 26 మందికి , 20 మంది (76.92 శాతం), యాదవోలు జెడ్పీ హైస్కూల్ 47 మందికి, 39 మంది (82.98 శాతం), పల్లంట్ల జెడ్పీ హైస్కూల్ 20 మందికి, 15 మంది (75 శాతం), రామన్నపాలెం జెడ్పీ హైస్కూల్ 18 మందికి, 16 మంది (88.89 శాతం), గౌరీపట్నం జెడ్పీ హైస్కూల్ 46 మందికి 33 మంది (71.74 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

పెరవలి మండలంలో 83 శాతం

పెరవలి: పదో తరగతి పరీక్షల్లో మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 83 శాతం ప్రైవేట్ పాఠశాలలు 91 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ స్వరూప్ తెలిపారు. కానూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని హనుమంతు మాధురీ శ్రీప్రియ 556 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 526 మంది పరీక్షలు రాయగా, వారిలో 374 మంది ఉత్తీర్ణులయ్యారు. 152 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

ఉండ్రాజవరం మండలంలో 78 శాతం

ఉండ్రాజవరం: మండలంలోని 8 ఉన్నత పాఠశాలల నుంచి 495 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవగా, వారిలో 387 మంది (7[illegible] శాతం) ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓలు సక్సేనా రాజు, [illegible] జ్యోత్స్న తెలిపారు. హైస్కూళ్ల వారీగా సూర్యారావుపాలెంలో 77, ఉండ్రాజవరంలో 89, సత్యవాడలో 90, వడ్లూరులో 61, వేలి[illegible] 76 [illegible] శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. సూర్యారావుపాలెం హైస్కూల్ విద్యార్థిని కె.ప్రవల్లిక అత్యధికంగా 572, ఉండ్రాజవరం హైస్కూల్ విద్యార్థిని కె.పావనీ దుర్గాంబ 570, సత్యవాడ హైస్కూల్ విద్యార్థిని ఎం.విజయకుమారి 561 మార్కులు సాధించారని చెప్పారు.

చాగల్లు మండలంలో 70 శాతం

చాగల్లు: టెన్త్‌లో చాగల్లు మండలం 70 శాతం ఉత్తీర్ణత సాధించింది. ప్రభుత్వ పాఠశాలల నుంచి 501 మంది పరీక్షలకు హాజరవగా 349 మంది ఉత్తీర్ణులైనట్టు ఎంఈవో వి.ఖాదర్‌బాబు తెలిపారు. ఊనగట్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని నందిగం నిధిప్రియ 575, చాగల్లు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బొల్లా స్నేహ 574 మార్కులతో మండలంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. హైస్కూళ్ల వారీగా బ్రాహ్మణగూడెంలో 70 మందికి 47 మంది ఉత్తీర్ణత, ఊనగట్లలో 71 మందికి 50 మంది, చిక్కాలలో 88 మందికి 57 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మార్కొండపాడులో 44 మందికి 37 మంది, మల్లవరంలో 12 మందికి 9 మంది, చాగల్లులో 191 మందికి 131 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక కలవలపల్లిలో 25 మందికి 18 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో తెలిపారు.


షేక్ మరియమ్ షాలేహా- 594 కొవ్వూరు
బి.గణేశ్వర్- 576
ఎస్.శ్రావ్య 582, తూర్పుచోడవరం
కేఎస్ఎస్ ఐశ్వర్య 576 అన్నదేవరపేట
తిగిరిపల్లి రోజా 575 మలకపల్లి
వై.అనూష - 569 పెద్దేవం
హనుమంతు మాధురీ శ్రీప్రియ 556, కానూరు
కె.ప్రవల్లిక-572 సూర్యారావుపాలెం
కె.పావనీ దుర్గాంబ- 570, ఉండ్రాజవరం
నందిగం నిధిప్రియ 575, బ్రాహ్మణగూడెం
బొల్లా స్నేహ- 574 చాగల్లు

వైఎస్సార్ సీపీతో అన్ని వర్గాలకూ మేలు


వాడపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- వాడపల్లిలో కొనసాగిన ఎన్నికల ప్రచారం
- ప్రజల నుంచి విశేష ఆదరణ

కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తేనే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని, ప్రజలందరూ ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. మండలంలోని వాడపల్లి గ్రామంలో సోమవారం ఉదయం, సాయంత్రం నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పార్టీ శ్రేణులతో కలిసి వెంకట్రావు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలనను ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికీ మేలు చేకూరుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపైనే వేయాలని ఆయన కోరారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు, అడిగి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావుకు అడుగడుగునా మహిళలు హారతులిచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రచారంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ లంకదాసు సముద్రం, స్థానిక నాయకులు వీర రమణయ్య, తిగిరెడ్డి వెంకటేశ్వరరావు, పంచదార కృష్ణ, రాచకొండ సురేష్, వీరా త్రిమూర్తులు, వేగిరపు పల్లయ్య, సర్పంచులు మట్టా శ్రీనివాస్, మట్టా వెంకట్రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, ముదునూరి నాగరాజు, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆవపాడులో 9 మంది వలంటీర్ల రాజీనామా



ఆవపాడు సచివాలయం వద్ద రాజీనామా లేఖలు చూపుతున్న వలంటీర్లు

నల్లజర్ల: మండలంలోని ఆవపాడు సచివాలయం పరిధిలో పని చేస్తున్న 9 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను సోమవారం సచివాలయ కార్యదర్శి అనూరాధకు అందజేశారు. మానికిరెడ్డి శ్యామల, ఆదిఝాన్సీ, అచ్యుత విశ్వజ్యోతి, పసుపులేటి ప్రసన్న తదితరులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వారు మాట్లాడుతూ సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న తమను కించపరుస్తూ, నిందలు వేసిన కూటమి నేతల వైఖరికి నిరసనగా తామంతా రాజీనామాలు చేశామన్నారు. ఇప్పుడు తమకు జగనన్న రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. తప్పకుండ ఆయన తరఫున ఊరూర ప్రచారం చేసి జగనన్నను మరోసారి సీఎం చేసుకుంటామన్నారు.

ఎన్నికల ప్రక్రియను తేలిగ్గా తీసుకోవద్దు


ఎన్నికల విధులపై అవగాహన కల్పిస్తున్న గోపాలపురం ఆర్వో లక్ష్మీ శివజ్యోతి

నల్లజర్ల: 'ఎన్నికల నిర్వహణను ఏ ఒక్కరూ తేలిగ్గా తీసుకోకూడదు. ప్రతి ప్రక్రియనూ పకడ్బందీగా నిర్వహించాలి. అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని, విధుల్లో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని' గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీ శివజ్యోతి అన్నారు. మండలంలోని ఎన్నికల సెక్టార్ ఆఫీసర్లు, వీఆర్వోలు, బీఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశమయ్యారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించాలన్నారు. ఎక్కడైనా మార్పులు, చేర్పులు అవసరం అయితే ముందుగానే గుర్తించాలన్నారు. త్వరలోనే ఓటరు స్లిప్పులు వస్తాయని చెప్పారు. సాధారణ వ్యయ, పోలీసు పరిశీలకులు ఈనెల 27 తర్వాత జిల్లా రానున్నట్టు చెప్పారు. సమావేశంలో తహసీల్దారు కృష్ణారావు, ఎంపీడీఓ నరేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కూటమి అభ్యర్థుల ప్రచారం

నిడదవోలు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి, గోపవరం, సమిశ్రగూడెం, డి.ముప్పవరం, పెండ్యాల, మునిపల్లి గ్రామాల్లో వారిద్దరూ రోడ్డు షోలో నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. పురుషోత్తపల్లి, సమిశ్రగూడెం గ్రామాల్లో పురందేశ్వరి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆమె కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, జనసేన ఇన్‌చార్జ్ బీవీఎస్ఎన్ ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కూటమికి ఓటేస్తే సంక్షేమం గోవిందా

- నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు
- మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం


అన్నవరప్పాడు ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయుడు

పెరవలి: రాబోయే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే సంక్షేమానికి తిలోదకాలు ఇస్తారని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు సూచించారు. మండలంలోని మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాల్లో సోమవారం ఆయన జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. రెండు గ్రామాల మహిళలూ అడుగడుగునా ఆయనకు హారతులు ఇచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట ముంచేస్తాడని హెచ్చరించారు. ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అన్ని వర్గాలకూ మేలు జరిగితేనే ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్ పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఎంత సంక్షేమం అందిందో మీకే తెలుసన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేసి మీ ముందుకు వచ్చామని శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఐదేళ్ల పాలనలో అవినీతి మరక లేకుండా సాధ్యమైనంత వరకూ తాను ప్రజలకు మేలు చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఎవరూ చేయని విధంగా ఈ గ్రామంలో లంక భూములకు పట్టాలు ఇచ్చానన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు వెంటనే పంట బీమా సాయం అందించామన్నారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, సర్పంచులు బొలిశెట్టి రత్నమాల, బొలిశెట్టి పట్టాభి, అన్నవరప్పాడు సర్పంచ్ పంత బాల సుందరి, పంతం చిన్న, సొసైటీ అధ్యక్షుడు పంతం నాగేశ్వరరావు, యాళ్లబండి శ్రీనివాస్, సుందర మంగతాయారు, గుత్తుల మహాలక్ష్మి, కోటిపల్లి గంగన్న, యాతం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథినే గెలిపించండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత
- ద్వారకాతిరుమల మండలంలో విస్తృతంగా ప్రచారం


ద్వారకాతిరుమల మండలం గుళ్లపాడు ఎన్నికల ప్రచారంలో గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత

దేవరపల్లి: జగనన్న పాలన ఎలా ఉందో చూశారు . గతంలో 14 ఏళ్ల చంద్రబాబు పాలననూ మీరంతా చూశారు. ఐదేళ్ల స్వల్ప కాలంలో ఎక్కువ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీ ఇంటికి పంపించారని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత అన్నారు. సోమవారం సాయంత్రం ద్వారకాతిరుమల మండలం బుట్టాయిగూడెం, గుళ్లపాడు, ఎం.నాగులపల్లి, ద్వారకానగర్, మత్తేవారిగూడెం, నారాయణపురం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో అభ్యర్థి వనిత ప్రచార రథం పై నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అవ్వాతాతలకు పింఛను ఇంటికే వస్తోందన్నారు. గ్రామ వలంటీర్లు మన ఇంటికి వచ్చి అవసరాలు తెలుసుకుని గ్రామ సచివాలయంలో ఆన్‌లైన్ చేయించి అందిస్తున్నారని తెలిపారు. ఇంత అండగా ఉంటున్న జగనన్నకు మీ చల్లని దీవెనలను అందించి మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరికీ రెండు ఓట్లు ఉంటాయని, వాటిని ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసుబాబు, కారుమంచి రమేష్, సర్పంచ్ పెద్దిన దిలీప్, ఎంపీటీసీ కొప్పిశెట్టి గంగ, ఆచంట బన్ను, బండాడ వెంకన్నబాబు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, పెదిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, బాలం వెంకటేశ్వరరావు, దాసరి ఏసురత్నం, దాసరి రాంబాబు, ఎం. నాగులపల్లి సర్పంచ్ యంత్రపాటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఫ్యాన్


సమిశ్రగూడెంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ శ్రేణులు

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడి గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలంలోని కాటకోటేశ్వరం, సమిశ్రగూడెం, మునిపల్లి గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. సమిశ్రగూడెంలో వైఎస్సార్‌సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, కాటకోటేశ్వరంలో ఆ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రామచంద్రరావు, కోసూరి అప్పారావు, మునిపల్లిలో సర్పంచ్ వెలగన నరేష్, ఎంపీటీసీ సభ్యుడు కొర్లపాటి మోహన్ ఆధ్వర్యంలో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. ఈ ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు కస్తూరి సాగర్, అంగర శ్రీను, రాజు, దేశాబత్తుల నాగు, వడలి అంబేడ్కర్, బట్టు వెంకటరత్నం, షేక్ సుబేదర్, గెద్దం రవీంద్ర, ఆరుగొలను రమేష్, షేక్ రహీం, సయ్యద్ బాజీ, నజీరుద్దీన్‌ఖాన్, నల్లమాటి నరేంద్ర, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.